# విద్యార్థులకు మెరుగైన బోధన

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి



ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం గీతానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 5 రోజుల వేసవి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి మాట్లాడారు. పిల్లలు గణితం, ఏఐ టూల్స్‌లో వెనుక పడకుండా వినూత్న పద్ధతులలో వారికి అర్ధమయ్యేలా బోధన సాగించాలన్నారు. నూతన బోధన పద్ధతులు, పిల్లలకు బోధించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విధ్యార్థులు రెగ్యులర్‌గా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు ఫాలో అప్ చేయాలన్నారు. పిల్లలు గణిత పరిజ్ఞానంపై అధిక దృష్టి సారించాలని, వెనుకబడిన విద్యార్థులపై స్పెషల్ ఫోకస్ పెట్టాలన్నారు. పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ విద్యార్థులు ఇంటర్‌లో అధికంగా వైఫల్యం చెందుతున్నారని, విషయ పరిజ్ఞానంలో ముందస్తు నుంచి విద్యార్థులను బలోపేతం చేస్తే వైఫల్యాలను నిరోధించవచ్చని కలెక్టర్ తెలిపారు. వివిధ సబ్జెక్ట్‌లలో ముఖ్యమైన అంశాలను విద్యార్థులకు సులువుగా అర్ధమయ్యేందుకు పాటించాల్సిన బోధన పద్ధతులపై పలు సూచనలు చేశారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు కంటెంట్ ఎన్‌రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాలపై గణిత, సోషల్ ఉపాధ్యాయులు, మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్‌పిలకు శిక్షణ అందుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు తరువాయి 2లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## ముంబై స్లీపర్ ఆర్టీసీ బస్సు ప్రారంభించిన మంత్రి పొన్నం



వివరాలు మెయిన్‌లో...



# దేశానికే ఆదర్శంగా భూ భారతి

- పెద్దల చట్టం ధరణి, పేదల చట్టం భూ భారతి
- ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా చట్టం
- ఆరువేల ప్రైవేట్ సర్వేయర్లను నియమంచి, అవసరమైన శిక్షణ అందిస్తాం
- ప్రతి రెవెన్యూ గ్రామంలో జూన్ 2 నుంచి రెవెన్యూ అధికారి నియామకం

ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న సమాచార పౌర సంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :

దేశానికి ఆదర్శంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి చట్టం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం–2025పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు(ప్రొటొకాల్ అండ్ పబ్లిక్ రిలేషన్స్) హర్కార వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ టి.భానుప్రసాద్‌రావులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పెద్దలు స్వార్ధ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయా రు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారుచేశామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి 3 సంవత్సరాలు గడిచిన రూల్స్ తీసుకొని రాలేదని, తమ ప్రభుత్వం భూ భారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని, ఈ నిబంధనల ప్రకారం సాదాబైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నా రు. పెండింగ్ ఉన్న సాదాబైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు.

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, గతంలో సాగు నీరు కోసం రైతులు పడే ఇబ్బందులకు ప్రతి రోజూ ముందు ఉండి పోరాటం చేసిన నాయకులు నేడు ప్రజాప్రతినిధిగా ఉండటం సంతోషంగా ఉందని అన్నారు. ఎస్సారెస్పీ డి83, డి86 కాలువల కింద పూర్తిస్థాయి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే కీలకపాత్ర పోషించారని అన్నారు. సుల్తానాబాద్, పెద్దపల్లి బైపాస్ రోడ్డు పనులు టెండర్లు పూర్తవుతున్నాయని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధరణి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు. గతంలో ఎంటువంటి సమస్యలు ఉన్న కోర్టుకు వెళ్లాల్సి ఉండేదని, నేడు భూ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ నుంచి తరువాయి 2లో...

# కెజిబివి విద్యార్థినుల ప్రతిభ అభినందనీయం



## కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకుని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థినులు ప్రదర్శించిన ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సప్తగిరి కాలనీలోని కెజిబివిలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాల నుంచి సుమారు 100 మంది విద్యార్థినులకు ఈ నెల ఆరవ తేదీ నుంచి శిక్షణ ఇచ్చామన్నారు. సంగీతం, నృత్య ప్రదర్శన, పెయింటింగ్, కంప్యూటర్ పరిజ్ఞానం, స్పోకెన్ ఇంగ్లీష్, యోగా, ఆర్ట్ క్రాఫ్ట్స్ వంటి వాటిల్లో కెజిబివి విద్యార్థినిలు శిక్షన పొందారని తెలిపారు. 15 రోజుల పాటు చేసుకుని ఆయా రంగాలలో అద్భుత ఫలితాలు చాటారని పేర్కొన్నారు. భవిష్యత్తులో నిర్వహించే మరిన్ని శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో టాపర్లుగా నిలిచిన కెజిబివి విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేశారు. కెజిబివి విద్యార్థుల యోగ, నృత్యం, ఆర్ట్ క్రాఫ్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ రాంబాబు పాల్గొన్నారు.

## తబిత ఆశ్రమ యువతి వివాహానికి చేయూత



**ప్రజాపక్షం/రామగుండం:** రామగుండం పట్టణంలోని తబితా ఆశ్రమానికి చెందిన మానస వివాహాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో బుధవారం జరపనున్నారు. ఈ మేరకు మంగళవారం అంతర్గాంకు చెందిన అబ్దుల్ కలాం ఛారిటబుల్ ట్రస్టు వారు మానస వివాహానికి అవసరమైన ఖర్చులకై రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ట్రస్టు గౌరవ అధ్యక్షులు, అంతర్గాం తహసీల్దారు తూము రవీందర్‌పటేల్ మానసకు డబ్బు అందజేయడంతోపాటు తన ఆశీర్వచనాలను అందజేశారు. తబితా బాలల సంరక్షణ కేంద్రంలో యువతికి ఆశ్రయం కల్పించడంతో పాటు ఆమెకు వివాహం జరిపించడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు. మానస వివాహ వేడుకల్లో తహసీల్దారుతో పాటు ట్రస్టు ఆర్గనైజింగ్ సెక్రటరీ కోల ప్రణీత్ గౌడ్, సభ్యులు రాజేందర్, సురేష్‌నాయక్, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ జితేందర్, సీడీపీవో అలేఖ్యపటేల్, సూపర్‌వైజర్లు కవిత, పుష్పలత, అంగన్వాడీ టీచర్ పెండ్యాల విమల, మహిళా సంఘం ప్రతినిధులు కందుగుల సంతోష, ఆశ్రమం నిర్వాహకుడు బి.వీరేందర్‌నాయక్, విమలలు పాల్గొన్నారు.

## టోల్‌గేట్ వద్ద లారీ యాజమానుల ఆందోళన



**ప్రజాపక్షం/పాలకుర్తి :** టోల్‌గేట్‌కు 20 కిలో మీటర్ల పరిధిలోని స్థానిక లారీలకు టోల్‌టాక్సీ మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్ టోల్‌ప్లాజా వద్ద రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని 3 లారీ యాజమానుల సంఘాల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయి. మంగళవారం లారీ యాజమానుల ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మద్దతు తెలిపారు. లారీ యాజమానుల ఆందోళనతో సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు స్థానిక లారీలకు టోల్‌ట్యాక్సీ వసూలు చేయకుండా ఆందోళనకారులు నిలిపివేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బయ్యపు మనోహార్‌రెడ్డి, లారీ యాజమానుల సంఘాల నాయకులు మాట్లాడుతూ, గత 12 ఏళ్లుగా స్థానిక లారీల యాజమానుల నుంచి టోల్ ట్యాక్సీ డబ్బులు వసూళ్లు చేస్తున్నారని దీనివల్ల లారీల యాజమానులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. హెచ్‌కెఆర్ సంస్థ ఉన్నతాధికారులు, హెచ్‌ఆర్ విభాగం అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన వసూళ్లు నిలుపుదల చేయలేదన్నారు. ప్రతి లారీకి పోను రూ.759, రాను రూ.759 వసూలు చేస్తున్నారన్నారు.మంగళవారం టోల్ గేట్ వద్ద ధర్నా చేపట్టడంతోపాటు వంటావార్పుతో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు లారీ సంఘాల నాయకులు, లారీల యాజమానులు తెలిపారు.

# దేశానికే ఆదర్శంగా భూ భారతి

(మొదటిపేజీ తరువాయి)

సీసీఎల్‌ఏ వరకు అంచెలంచెలుగా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, భూ సమస్యలు శాశ్వత పరిష్కారం చేసే దిశగా అంబేడ్కర్ జయంతి నాడు ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ప్రారంభించిందని, ఈ చట్టంపై సందేహాల నివృత్తి కోసం మండల కేంద్రాలలో అవగాహన సమావేశాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో ఎలిగేడు మండలం పైలట్‌గా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.

స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందన్నారు. గతంలో ధాన్యం కొనుగోలు పేరుతో రైతులకు చాలా నష్టం జరిగిందన్నారు. ధూళికట్ట, ముప్పిరితోట, రాములపల్లె, నారాయణపూర్, కొత్తపల్లి, సుగ్లాంపల్లి గ్రామాలను కలుపుతూ రాజీవ్ రహదారి వరకు 12 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, రాబోయే 15 రోజులలో వీటి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఎలిగేడు మండలానికి నూతన పోలీస్‌స్టేషన్ మంజూరు చేసుకున్నామని, 15 రోజులలో వీటి ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ... రామగుండం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, నగరానికి అదనంగా మరో తహసీల్దార్ కార్యాలయం మంజూరు చేయాలని, అంతర్గాం కాందిశీకుల సమస్య పరిష్కారం చేయాలని, జెన్‌కో సింగరేణి తరపున గతంలో 18 వేల పట్టాలు పంపిణీ చేశామని, మరో 17 వేల పట్టాలు పెండింగ్‌లో ఉన్నాయని, వీటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎలిగేడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన 150 మంది లబ్ధిదారులకు మంత్రుల చేతుల మీదుగా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అన్నయ్యగౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ స్వరూప, అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసీల్దార్ బషీరోద్దీన్, మార్కెట్ ఛైర్మన్‌లు సంజీవ్, తిరుపతిరెడ్డి, రైతులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 28న తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** ఈనెల 28న బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో తెలంగాణ ఉద్యమకారులకు ఘనంగా సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, జిల్లాలో ఉన్న ప్రతి తెలంగాణ ఉద్యమకారులు హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్యయాదవ్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి, చెన్నూర్ శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వివేక్ వెంకటస్వామి, పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ హాజరవుతారని తెలిపారు. ఉద్యమకారులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బింగి రాజు, రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు దబ్బెడ చంద్రకళ, రాష్ట్ర కార్యదర్శి అనుముల కళావతి, లలిత ఠాకూర్, కర్నాటి సీత, వివిధ మండల అధ్యక్షులు దాసరి రామస్వామి, దామ సదయ్య, చర్లపెల్లి సురేష్‌గౌడ్, పలకల నరసింహారెడ్డి, బూర్ల ధనుంజయ్, గర్రెపల్లి సుధాకర్, మూల మల్లేషం, ముప్పాల కృష్ణ, కలవేన బాలమల్లు, మల్యాల శంకర్, రాజ్వీర్‌గౌడ్, పత్తి తిరుపతిరెడ్డి, పుప్పాల శ్రీనివాస్, కల్వల శంకర్, ఎండి.కతీజ, మద్దెల సంజీవ్, మాదారపు వేణుగోపాల్ యాదగిరి ఓదేలు, గర్రెపల్లి రాజు, కలవల నాగరాజు, నగరం సతీష్, పాల్గొన్నారు.

# విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్ట్ చేయాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్



**ప్రజాపక్షం/రామడుగు :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సరస్వతి మాత విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంధర్బంగా ప్రభాకర్ మాట్లాడుతూ కొద్ది సంవత్సరాల క్రితం తన సొంత ఖర్చులతో మండల కేంద్రంలోని జడ్పిహెచ్‌ఎస్ స్కూల్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతి మాత తల్లి విగ్రహాన్ని ఇటీవల కొందరు హిందూ వ్యతిరేక శక్తులు దుశ్చర్యకు పాల్పడి ధ్వంసం చేసి విగ్రహ చేయి విరగొట్టడం జరిగిందన్నారు. ఈ ఘటనను బిజెపి, హిందూ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని తెలిపారు.ఈ దుశ్చర్యకు పాల్పడినటువంటి వారిని పట్టుకుని శిక్షించడంలో పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించకపోగా హిందూ సంఘాలకు తెలియడంతో హుటాహుటిన అర్ధరాత్రి పోలీసు యంత్రాంగం విగ్రహానికి మరమ్మత్తులు చేపించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. దుండగులను మాత్రం విస్మరించారని, వెంటనే వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం సరస్వతి మాత విగ్రహాన్ని తిరిగి పునర్నిర్మిస్తామని తెలిపారు. జిల్లా కార్యదర్శి ఉప్పు రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూరెల శ్రీకాంత్ గౌడ్, బూతు అధ్యక్షుడు రాగం కనుకయ్య, గోపు అనంతరెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జి కొత్త రమేష్, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు కలిగేటి ఎల్లయ్య, సీనియర్ నాయకులు పోచయ్య పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండల కేంద్రానికి చెందిన కోనేటి శ్రీనివాస్ కనబడటం లేదని భార్య లక్ష్మి ఫిర్యా దు మేరకు ఆదివారం నుండి కనబడటం లేదని ఎల్లారెడ్డిపేట పోలీసు స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చింది.ఇంటి వద్ద నుండి వెళ్ళి ఇప్పటి వరకు రాలేదని పిర్యాదులో పేర్కొన్నారని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని హౌస్ ఆఫీసర్ సత్యనారయణ విలేకరుల ప్రకటన విడుదల చేశారు.

## విద్యార్థులకు మెరుగైన బోధన

(మొదటిపేజీ తరువాయి)

వస్తుందని అన్నారు. డీఈవో జనార్ధన్ రావు, సంబంధిత విద్యాశాఖ అధికారులున్నారు.

**కోళ్లమద్దిలో పట్టుపురుగుల కేంద్రం పరిశీలన**

మల్బరీ సాగుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామంలోని పట్టుపురుగుల పెంపకం కేంద్రంలోని ఆవరణ, మొక్కలు, బిల్డింగ్‌లను మంగళవారం పరిశీలించి మాట్లాడారు. కోళ్లమద్ది గ్రామంలోని పట్టు పురుగుల పెంపకం కేంద్రం వినియోగంలోకి వచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమి , చెట్లు అన్యాక్రాంతం కాకుండా చూడాలని సూచించారు. ముందుగా నీటి సౌకర్యం కోసం బోర్ వేయించాలని పేర్కొన్నారు. పట్టు పురుగుల పెంపకం కోసం సన్నద్ధం కావాలని, రైతులకు ఉపయోగపడేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లా ఉద్యాన అధికారి లత, అధికారులు లోకేష్, జగన్, సత్యం తదితరులున్నారు.

## ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్‌యఫ్ జిల్లా అధ్యక్షులు కుర్రరాకేష్



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలపై అడ్మిషన్ల పేరుతో మోసం చేస్తున్న కొన్ని కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌యఫ్ జిల్లా అధ్యక్షులు కుర్రరాకేష్ డిమాండ్ చేశారు. ప్రైవేటు కళాశాలలు బుక్కుల అమ్మకాలను సంస్థలు అమ్మకాలను నిషేధించాలని నియంత్రణ చట్టాలను అమలు పరచాలని కోరారు. అనంతరం ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి కృష్ణహరికి వినతి పత్రాన్ని అందించారు. విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేయడం, విద్యాసంస్థలు బుక్కులు అమ్మితే అడ్డుకుంటామని అన్నారు. ప్రతి సంవత్సరం అమ్మకాలను ప్రైవేటు సంస్థలు అమ్మకాలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. చర్యలు తీసుకోలేదంటే ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో శంకవంశీ, అజయ్, సాయికృష్ణ తదీతరులున్నారు.

## నూతన మండల కమిటీ నియామకం



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ రూరల్ మండల కమిటీని నియమించారు. కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామంలోని గందె మల్లారావు ఫంక్షన్‌హాలులో ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, తెలంగాణ అంబేద్కర్ యువజన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గజ్జెల కాంతం, జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్ ఆధ్వర్యంలో నియామకం చేశారు. అధ్యక్షులుగా లింగంపల్లి మోక్షిత్, ప్రధాన కార్యదర్శులుగా తప్పట్ల రాజు, గాలిపల్లి రవీందర్, ఉపాధ్యక్షులుగా బుచ్చల అనిల్, దావు మల్లేష్, మోగదుంపల్లి అనిల్, తప్పట్ల విఠల్, కార్యదర్శులుగా అలువాల ప్రశాంత్, చామనపల్లి గణేష్, దావు శ్రీనివాస్, తాంద్ర ధ్రువ కుమార్, కాసపాక ఉమేష్, వడ్లూరి శ్రీకాంత్, కోశాధికారిగా ఇరుగురాల వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా విజయ్ కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల లక్ష్మణ్, రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్ గజ్జల ఆనంద్‌రావు, మహిళా అధ్యక్షుడు కొంౡద స్వరూప, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకుల్ల అనిల్, కోలెపాక స్వామి, తాటిపల్లి జంగయ్య, ప్రధాన కార్యదర్శులు మైసని మనోహర్, మనలా నారాయణ, చామనపల్లి చంద్ర శేఖర్, బీమవరపు సతీష్, గడ్డం నాగరాజు తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ విజయశాంతిని కలిసిన డిసిసి అధ్యక్షుడు..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :తెలంగాణ శాసన మండలి సభ్యురాలు విజయశాంతిని హైద రాబాద్ లోని ఆమె నివాసంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు మంగళవారం రోజున మర్యాదపూర్వ కంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేశారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా లను ప్రజల్లోకి తీసుకెళ్లి జిల్లాలో పార్టీ బలో పేతానికి కృషి చేయాలని సూచించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్య ంగా పనిచేయాలన్నారు.

## నూతనంగా బదిలీపై వచ్చిన ఎమ్మార్వో



ప్రజాపక్షం/లోకేశ్వరం:లోకేశ్వరం మండ లంలోని మండల రెవెన్యూ కార్యాలయం లో ఎమ్మార్వో మోతిరాం ఒక సంవత్సరం తొమ్మిది నెలలు సేవలు అందించి కలెక్టర్ కార్యాలయానికి సూపర్డెంట్‌గా బదిలీ కావడం జరిగింది.అలాగే దస్తూరాబాదు నుండి నూతనంగా సర్ఫరాజ్ అహ్మద్ మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళ వారం రోజున బాధ్యతలు చేపట్టారు.

## బ్లాక్ లిస్టులో నాసిరకం సరుకులను హాస్టళ్లకు వేస్తున్న టెండర్లు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కరీంన గర్ జిల్లాలో ఎస్సీ, బిసి సంక్షేమ, గురుకుల కళాశాల వసతి గృహాలకు పంపిణీ చేస్తున్న వెజిటేబుల్, పండ్లు, చికెన్, గుడ్లు, టెండర్ దారులపై క్రిమినల్ కేసు నమోదు చేసి వారి టెండర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరుతూ కెవిపిఎస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి తిప్పా రపు సురేష్, జిల్లా అధ్యక్షుడు కొంపల్లి సాగర్, నగర కార్యదర్శి గాజుల కనకరాజు బృందం ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయ ఏవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థులకు నాసిరకమైన సరుకులను వేయడం వలన విద్యార్థులు అనారోగ్యాలపా లైన అస్వస్థకు గురవుతున్నారని తెలిపారు. బి.అంజయ్య, బి.చింరజీవి, బి.సంతోష్ టెండర్ దారులు దాదాపు జిల్లాలో మెజార్టీ హాస్టళ్లకు కూరగాయలు, చికెన్, పండ్లు టెండర్ దారులుగా ఉన్నారని తెలిపారు. వీరు గతంలో వేసిన సరుకులు నాసిరకం కావడం వల్ల హాస్టళ్లలో విధ్యార్థులు అనారో గ్యాల పాలై అస్వస్థకు గురయ్యారని తెలి పారు. వీరి టెండర్ ఫర్మును బ్లాక్ లిస్టులో పెట్టాలని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.

# తిరంగా ర్యాలీకి భారీగా తరలివచ్చిన జనం..

### యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే..



ప్రజాపక్షం/బైంసా:ఆపరేషన్ సింధూర్ తో పాకిస్థాన్ వెన్నులో వణుకు పుట్టించిన భారత జవాన్లు,త్రివిధ దళాల ధైర్య సాహసలను స్మరించుకుంటూ బైంసా లో రాజకీ యలు,కులమతాలకు అతీతంగా మంగళవారం చేపట్టిన తిరంగా యాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. పట్టణంలోని లక్ష్మి వెంకటేశ్వరాలయం లో ఎమ్మెల్యే పవా ర్ రామరావ్ పటేల్ తో పాటు పలువురు పూజలు నిర్వ హించి ర్యాలీని ప్రారంభించారు.ఆలయం నుండి ప్రార ంభం అయినా ర్యాలీ బస్ స్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది.ప్రతి ఒక్కరు జాతీయ జెండా పట్టుకొని ర్యాలీలో పాల్గొనడం తో ప్రధానరహదారి త్రివర్ణ మయమైంది.ర్యాలీ లో చిన్నారులు సైనికుల,భారత మాత వేష ధారణ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది.దేశభక్తి పాట లకు పలువురు ప్రముఖులు స్టెప్పు లేశారు.ర్యాలీ లో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌తో తో ప్రపంచానికి మన సైనిక సత్తా చాటమన్నారు.త్రివిధ దళాలు చేసిన పోరాటం ఆమోఘం అన్నారు.పాకిస్తాన్లోకి దూసుకెళ్లి 9 ఉగ్రవాద స్థావరాలు మట్టుబెట్టి,100 మంది ఉగ్రవాదులను చంపేశారంటే మన సైనికులకు సెల్యూట్ కొట్టాల్సిందేనన్నారు.ఆపరేషన్ సింధూర్ కు ఇద్దరు మహిళలు నాయకత్వం వహించడం వారి సారథంలో పాకిస్తాన గజగజలాడించడం జరిగింద న్నారు.యుద్ధంలో అమరులైన వీర జవాన్లను స్మరించు కుంటూ నివాళులర్పించారు.తిరంగా యా త్రకు పెద్ద మొత్తంలో ప్రజలు తరలివచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.తిరంగా యాత్రలో డాక్టర్లు,న్యాయవాదులు, వ్యా పారులు,రిటైర్ట్ ఉద్యోగులు,రిటైర్డ్ సైనికులు ,యువకు లు,మహిళలు,చిన్నారులు,మాజీ ప్రజా ప్రతినిధులు, ఆ యా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నిరంతరం బోధన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :నిర్మల్ పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉన్నత పాఠశాలలో భోదిస్తున్న వివిధ విషయ ఉపాధ్యాయుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమా లను ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వరంగల్ కే సత్య నారాయణ రెడ్డి,జిల్లా విద్యాధికారి,పి.రామారావు తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉ పాధ్యాయులు నిత్య విద్యార్థుల మాదిరి ఉంటూ,తమ బోధ నలను ప్రస్తుత కాలానుగుణంగా మార్చుకోవాల్సిన అవ సరం ఉందని తెలియజేశారు.కాబట్టే రాష్ట్ర విద్యాశాఖ వారు 5 రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారని,ఇందులో అందరూ ఉపాధ్యాయులు పాల్గొని శిక్ష ణను సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచిం చారు.ఉపాధ్యాయులు 100 శాతం హాజరు లో ఉంటూ ,డి .ఆర్.పి.లు చెప్పే విషయాలను జాగ్రత్తగా విని,నోట్ చేసుకో వాలని వారికి సూచించారు.ప్రతీ ఉపాధ్యాయునికి శిక్షణ యొక్క లక్ష్యాలు తెలిసి ఉండాలన్నారు.వాటిని అవగాహన చేసుకొని,తరగతి గదిలో వినియోగించాలన్నారు.ఈ సంద ర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా జూమ్ సమావేశాన్ని ఉపాధ్యాయులతో కలిసి వీక్షించడం జరి గింది.వారు తెలిపిన అంశాలను మరియొకసారి వివరిం చారు. జల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నర్స య్య,జిల్లా ప్రణాళిక సమన్వయకర్త ఎస్.రాజేశ్వర్,సహాయ గణాంక సమన్వయకర్త లింబాద్రి ,శిక్షణా కేంద్ర బా ధ్యులు,డిఆర్పీలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యా బోధన పటిష్టం చేయటం కోసం శిక్షణ

ప్రజాపక్షం/ఎడపల్లి:ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం అనుగుణంగా ఉపాధ్యాయుల విద్యా బోధన పటిష్టం చేయడం కోసం విద్యాశాఖ ప్రభుత్వ ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లోనే వృత్తాంతర శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎడపల్లి ఎంఈఓ , కోర్స్ డైరెక్టర్ శివలింగ్ గాలప్ప అన్నారు. మంగ ళవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ జడ్పీహెచ్ఎస్‌లో నలుగురు రిసోర్స్ పర్సన్ లతో 55మంది ఉపాధ్యాయులకు రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా సబ్జెక్టులకు సంబంధించి వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇంగ్లీష్, సోషల్ స్టడీస్, బయోసైన్స్, ఫిజికల్ సైన్స్, తెలుగు సబ్జెక్టు లపై శిక్షణ ఇవ్వడంతోప ఆటు ప్రాథమిక స్థాయిలో ఎఫ్ఎ ల్ఎన్ శిక్షణ ఇస్తున్నామన్నారు. ఉన్నత పాఠశాలల ఉపా ధ్యాయులకు లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ కింద బోధన ప్రక్రియలను పెంపొందించేందుకు శిక్షణ కార్యక్ర మాలు చేపట్టడం జరిగిందన్నారు. రెండవ విడత 20 నుంచి 24వరకు, మూడో విడత 27 నుంచి 30వరకు శిక్షణ కొనసాగనుందని, ఈ నెలాఖరులోపు శిక్షణ కార్యక్ర మాలు పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరి గిందన్నారు.అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్, జడ్పీహెచ్ఎస్ జాన్కంపేట్ హెడ్మాస్టర్ జోన్స్, ఉపాధ్యాయులు సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను భూ కబ్జాదారులు తప్పదారి పట్టిస్తున్నారు..

ప్రజాపక్షం/ఎడపల్లి:నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండ లంలోని జమ్లం శివారులోని 37ఎకరాల ప్రభుత్వ భూమి, 32ఎకరాల పట్టా భూమిని జైతాపూర్ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు కబ్జా చేశారని, వారిపై తాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఫిర్యాదు చేయడం జరిగిందని, దీనిపై స్పందిం చిన వారు విచారణకు ఆదేశించిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యేకు కొందరు వ్యక్తులు, భూకబ్జాదారులు కలిసి అలాంటిదేమి లేదని ఆ భూములన్నీ తమవే అంటూ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తప్పుదారి పట్టించారని జైతాపూర్ వాసి రామాంజనేయ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరుల సమావే శంలో మాట్లాడారు. ఎడపల్లి మండలంలోని జమ్లం రెవెన్యూ శివారులో సర్వే నంబర్ 227 నుంచి 232ల తోప ఆటు 234, 161, 162, 30/1, 30/2, 30/3, 30/4లలో తమకు సంబంధించిన 32కరాల వ్యవసాయ భూములతో పాటు 37ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామా నికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేశారని, దీనిపై గత మూడు సంవత్సరాలుగా న్యాయం పోరాటం చేస్తున్నా నని అన్నారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఫిర్యాదు చేయడం జరిగిందని, దీంతో మంత్రి జిల్లా కలెక్టర్ సమగ్ర నివేది కలు అందించాలని ఆదేశాలు జారీ ఏయడంతో అధికా రులు కదిలారని అన్నారు. సర్వేకు ఉపక్రమించారని అన్నారు. అయితే సదరు ఆరోపణలు ఎదుర్కొంటున్న రైతులు మాత్రం తాము ఎలాంటి భూములు కబ్జా చేయలే దని, ఇవి గత 50సంవత్సరాలకు పైగా తాము వ్యవ సాయం చేసుకుంటూ బతుకుతున్నామని, కొందరు వ్యక్తు లతో కలిసి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో మొరపెట్టు కోవడంతో భూసర్వేను నిలిపి వేశారని తెలిపారు. అయితే ఈ భూములు భూ కబ్జాదారులకే చెందినవి అయితే సర్వే నిర్వహించేందుకు ఎందుకు అడ్డు పడుతున్నారని విమ ర్శించారు.

## పామాయిల్ చెట్ల మొదటి గెలను కోత కోసిన ఎమ్మెల్యే..

ప్రజాపక్షం/లోకేశ్వరం :లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామంలో నిర్వహించిన ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ,ప్రీ యూనిక్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో పామ్ ఆయిల్ మొదటి గెలల కోత సేకరణ,రైతుల అవగాహన సదస్సు కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన ముధోల్ శాసనసభ్యుడు పవార్ రామారావ్ పటేల్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని,ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నరు.ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్ పిఎసిఎస్ చైర్మన్ రత్నా కర్ రావ్,మండల బిజెపి అధ్యక్షుడు సాయన్న,రాజేష్ బాబు,గంగా ధర్ సయేందర్ రవీందర్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

### బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహాతో

ప్రజాపక్షం/బోధన్:ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో ఇంది రమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం బోధన్ పట్టణంలోని వార్డులను సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ వికాస్ మహాతో అధి కారులను ఆదేశించారు. నిబంధనలను అనుసరిస్తూ లబ్ధిదారుల ఎంపిక ఉండాలన్నారు. ఇల్లు లేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాష మొహీనుద్దీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి

ప్రజాపక్షం/బోధన్:కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన కార్మికులను గుండెకాయ లాంటి 29 చట్టాలను పునరుద్ధరించి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ కమిటీ పిలుపులో భాగంగా బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్య దర్శి పిన్నెల హనుమాన్లు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు కార్మికుల కనీస వేతనం 26వేలకు పెంచాలని, పెన్షన్ 9వేల రూపాయలు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో టియుసిఐ నాయకులు మల్లేష్, సిఐటియు నాయకులు శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

## రైతులు యూరియా తక్కువగా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవాలి



ప్రజాపక్షం/బోధన్:యూరియా తక్కువగా వాడి సాగు ఖర్చు తగ్గిం చుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణ చైతన్య రైతులకు సూచించారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం బోధన్ మండలం మినార్‌పల్లి గ్రామ ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో వ్యవసాయ శాఖ వారి అనుబంధంతో రైతులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. భాస్వరం ఎరువులను దుక్కిలో మాత్రమే వాడాలని రైతులు అవసరం మేరకు రసాయనాలను వినియోగించాలని పేర్కొన్నారు. రసీదులను భద్రపరిచి కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందాలని సూచించారు. సాగునీటిని ఆదా చేసి భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.వ్యవసాయ విస్తీర్ణ అధికారి గంగా జల, పిఎసిఎస్ మినార్‌పల్లి చైర్మన్ రవీంద్రబాబు, సీఈఓ హన్మండ్లు, సంతోష్, డాక్టర్ సురేష్ కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చుట్టూ మురికి నీరు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామంలోని పారిశుధ్యం పై నిర్లక్ష్యం వయిస్తున్న అధికారులు ధర్మోర గ్రామంలోని మెయిన్ రహదారిపై రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం చుట్టూ మురికి నీరు ఉన్న పట్టించుకోని వైనం ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని పారిశుధ్యం నిర్లక్ష్యం బాగా ఉందని దోమలు పెరగకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కోరారు. అలాగే అంబేద్కర చుట్టూ కూడా మురికినీరు చేరడం జరిగిందని పారిశుద్ధంపై నిర్లక్ష్యం ఉంది అని అధికారులు నాయకులు స్పందించి అంబేద్కర్ చూట్టూ ఉన్న మురికి నీరు గ్రామంలో ఉన్న డ్రెన్లు శుభ్రపరచాలని కోరారు.

## ముధోల్ తహసీల్దార్‌గా శ్రీలత




**ప్రజాపక్షం/ముధోల్ :** ముధోల్ మండల నూతన తహసీల్దార్‌గా శ్రీలత మంగళావారం బాధ్యతలను స్వీకరించారు. ముధోలః తహసీల్దార్‌గా ఉన్న శ్రీకాంత్ బదిలీపై నర్సాపూర్ వెళ్ళారు. నూతన తహసీల్దార్‌గా శ్రీలతను ఆర్ఐలు నారాయణ, సరస్వతి, సర్వేయర్ ప్రవీణ్, వీఆర్ఏలు సన్మానించారు.

## ఎస్ఎస్‌సి ఫలితాలపై గోడ పత్రిక, కరపత్రాలు విడుదల..




**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ప్రభువ్వ ఉన్నత పాఠశాల యాజమన్యం రూపొందించిన ఎస్.ఎస్.సి ఫలితాల గోడపత్రికలు,కరప్రాలను మంగళవారం రోజున గ్రామాభివృద్ధి కమిటీ,పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పదవతరగతి ఫలితాల్లో 128 మంది ఆంగ్ల మాధ్యమం విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం హర్షణీయం అన్నారు.రాత్రి 8వరకు పదవతరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించిన ఉపాధ్యాయులను అభినందించారు. 500 కు పైగా మార్కులను 56 మంది విద్యార్థులు సాధించిన ఉమ్మడి జిల్లాలోని ఏకైన పాఠశాల మస్కాపూర్ కావడం సంతోషదాయకం అన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌ల ప్రతులు దహనం



**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శ్రీరాంపూర్‌లో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో వాటి ప్రతులను దగ్ధం చేశారు. మంగళవారం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. బ్రహ్మానందం మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం బ్రిటిష్ కాలం (1926) నుంచి పెద్ద ఎత్తున పోరాటాలు చేసి అనేక చట్టాలను సాధించుకుందని తెలిపారు. మొత్తం 44 కార్మిక చట్టాలు కొనసాగుతుండగా, అందులో 29 చట్టాలను బిజెపి ప్రభుత్వం కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తోందని ఆరోపించారు. వేతనాలు, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులు, సామాజిక భద్రత, పారిశ్రామిక సంబంధాల కోడ్‌ల ద్వారా 29 కార్మిక చట్టాలు రద్దు చేయబడతాయన్నారు. కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా చేసేందుకే నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ నాలుగు కోడ్‌లను తీసుకొస్తోందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను పూర్తిగా ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడానికి కార్మిక వర్గం ఒక పెద్ద మిలిటెంట్ ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాడాలని కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. మల్లేశ్వరి, కమలమ్మ తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన బోధన కోసం ఉపాధ్యాయులకు శిక్షణ




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్)లో మండల స్థాయి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కోసం ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కోట ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మారుతున్న శిక్షణా విధానాలను అర్థం చేసుకుని విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని సూచించారు. జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి తల్లిదండ్రులకు వివరించి ఎక్కువ మందిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చూడాలని కోరారు. కోర్సు డైరెక్టర్ వాసాల ప్రభాకర్ ఉపాధ్యాయులు శిక్షణను పూర్తిగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ నాగరాజు, జిల్లా రిసోర్స్ పర్సన్ పుల్లూరి బాలకృష్ణ, సుందిల్ల రమేష్, తన్నీరు రాజమణి, సపావత్ జితు నాయక్, గోర్లపల్లి శివరామ్, కోర్నాకా సింహాచలం, డొంగ్రి గణేశ్వర్, తలండి లక్ష్మణ్, అక్కల శ్రీలత, పలు మండలాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలు మరిచి.. అక్రమ కేసులు పెడుతున్నారా?



**ప్రజాపక్షం/ జన్నారం :** అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అధికార పార్టీ విస్మరించిందని, ప్రజా సమస్యలపై పోరాడుతున్న తమ నాయకుడిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బిఆర్ఎస్ జన్నారం మండల శాఖ మండిపడింది. మండల ప్రధాన కార్యదర్శి సులవ జనార్ధన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, తులం బంగారం, మహిళలకు పెన్షన్, నిరుద్యోగ భృతి వంటి హామీలు గాలికొదిలేశారని ఆయన దుయ్యబట్టారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకుండా, తమ నాయకుడు భూక్యా జాన్సన్ నాయక్‌పై 17 నెలల నాటి సంఘటనను సాకుగా చూపి అక్రమ కేసు బనాయించడం సిగ్గుచేటన్నారు. ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ వారి కోసం నిలబడే నాయకుడిపై కేసులు పెట్టడం కక్ష సాధింపు చర్యేనని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత పోరాటం చేస్తామని, బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు ఉపాధ్యాయులకు శిక్షణ



**ప్రజాపక్షం/జన్నారం :** విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల కోసం ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం జన్నారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శిక్షణా కార్యక్రమం జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో జరుగుతుందని, మండల విద్యాధికారి కోర్సు డైరెక్టర్‌గా వ్యవహరిస్తారని ఆయన చెప్పారు. రాష్ట్ర, జిల్లా స్థాయి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పిట్టల రాజారావు, జాజాల శ్రీనివాస్, సాత్పడి నరసయ్య, శెట్టిపల్లి వామన్ కుమార్, కస్తూరి శ్రీకాంత్, శ్రీధర్, సీమల శ్రీనివాస్‌లు ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తారని వెల్లడించారు. శిక్షణ ఉదయం 9:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఎఎస్ఐకి సన్మానం



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** వృత్తి పట్ల బాధ్యత అంకిత భావం, ఉన్నతాధికారుల పట్ల విధేయత కలిగి ఉన్నటువంటి ఉద్యోగులు ఏ ప్రాంతంలో విధులు నిర్వహించిన సంతృప్తికరమైన జీవితం గడుపుతారని ఈస్‌గాం ఎస్ఐ మహేందర్ అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం పోలీస్ స్టేషన్‌లో సంజీవ్ కుమార్ పాల్ ఎఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తించి సిర్పూర్ (టి) పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన సందర్భంగా మంగళవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఎస్ఐ మహేందర్, పోలీసు సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ సంజీవ్ కుమార్ పాల్ గత ఏడు సంవత్సరాలుగా ఈస్‌గాం పోలీస్ స్టేషన్‌లో ఎఎస్ఐగా ఎంతో క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించారని అన్నారు. పోలీస్ ఉద్యోగం అనేది అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కంటే కీలకమైందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావం వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి పుస్తెలు, మెట్టలు అందజేత



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** పాత బెల్లంపల్లికి చెందిన జంగిడి కీర్తన వివాహానికి నిత్య హాస్పిటల్ నిర్వాహకుడు కోమురవెల్లి శ్రీధర్ మానవతా దృక్పథంతో పుస్తెలు, మట్టెలు సహాయంగా అందించారు. మాజీ జడ్పిటిసి కారకూరి రాంచందర్ అభ్యర్థన మేరకు ఈ సహాయం తక్షణమే అందజేయబడింది. గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్ల రవి, జైపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు. వారు నవ వధువును ఆశీర్వదించడంతో పాటు, శ్రీధర్ చేసిన మానవతా సేవను కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ సమాజానికి తోచిన సహాయం చేయడం నా బాధ్యత. ఇలాంటి సందర్భాల్లో సహాయం చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు. సహాయం కోరిన వెంటనే స్పందించిన శ్రీధర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కీర్తన కుటుంబం కూడా ఈ మానవీయ మద్దతుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపింది. శ్రీధర్ సేవా నిరతిని పలువురు అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు సమాజంలో సానుకూల భావోద్వేగాలను కలిగిస్తాయని, యువతకు స్ఫూర్తినిస్తాయని కార్యక్రమంలో పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## వృద్ధుల కనీస అవసరాలు తీర్చటమే మన లక్ష్యం

### డిఎల్ఎస్ఎ సెక్రెటరీ ఉదయ భాస్కర్‌రావు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** వృద్ధుల కనీస అవసరాలు తీర్చటమే మన లక్ష్యమని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి ఉదయ భాస్కర్ రావు అన్నారు. మంగళవారం గంగాసాగర వృద్ధాశ్రమాన్ని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులు గతంలో ఎన్నో సంఘర్షణలను ఎదుర్కొని జీవన గమనాన్ని సాధించారని ఈ ముది వయసులో సైతం వారికి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఆరోగ్యంగా ఆనందంగా ఉంచే ఏర్పాట్లను చూడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ వైద్యసేవలను వృద్ధాశ్రమంలో వారు కల్పిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకులు భూమారెడ్డి వృద్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలను తదితర విషయాలను డిఎల్ఎస్ఎ సెక్రెటరీకి వివరించారు. కార్యక్రమంలో పిఎల్‌వి జీవన్‌రావు, ఉమా మహేశ్వరరావు, న్యాయశాస్త్ర విద్యార్థిని వినీల, వృద్ధులు, వృద్ధాశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపులి చర్మం, గోర్లు స్వాధీనం



ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ : కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలం ఎల్లూరు అటవీ ప్రాంత సమీపంలో ఐదు రోజుల క్రితం వేటగాళ్లు అమర్చిన ఉచ్చుకు మృతి చెందిన పెద్ద పులి చర్మం, గోర్లను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ (ఎఫ్‌డిపిటి) శాంతారాం, డిఎఫ్‌ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్ మంగళవారం కాగజ్‌నగర్ అటవీ డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దహెగాం మండలం చిన్న రాస్పల్లి గ్రామంలో పులి చర్మం, గోర్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పులి మరణానికి కారకులని భావిస్తున్న కొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని అన్నారు. పెద్దపులిని హతమార్చిన నిందితులు తమ అదుపులో ఉన్నారని, విచారణ కొనసాగుతోందని వారు తెలిపారు. కరెంటు షాక్‌తో పెద్దపులి చనిపోయిందని, చర్మం, గోర్లను మరోచోట పాతిపెట్టారని వారు పేర్కొన్నారు. పెద్దపులి మృతిపై విచారణ కొనసాగుతోందని, త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. చనిపోయింది కెకె పెద్ద పులిగా ప్రచారం జరుగుతోందని, దీనిపై ఫోరెన్సిక్ నివేదిక వచ్చాకే మృతి చెందిన పులి ఏదన్నది తెలుస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రాకేష్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రాం, సరిమళ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 22న హిందూ ఏక్తా యాత్ర



ప్రజాపక్షం/జమ్మికుంట : కరీంనగర్‌లో ఈ నెల 22 నిర్వహించే హిందూ ఐక్యత కోసం నిర్వహించే హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయాల్సిందిగా ఓబిసిమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. మంగళవారం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ నిర్వహించే యాత్రలో కేరళ కళా బృందాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో వేలాదిమందిగా స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. జమ్మికుంట, ఇల్లందకుంట మండలంలోని కార్యకర్తలు, హిందూ బంధువులు అత్యధికంగా తరలిరావాలని కోరారు. జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్‌రావు, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి , తదితరులున్నారు.

# మహిళలను కోటీశ్వరుడు చేయడమే ప్రభుత్వ ధ్యేయం



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : మహిళలను కోటీశ్వరుడు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం రూరల్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు నిరుపేదలకు ఎంతో ఆసరాగా ఉన్నాయన్నారు. నియోజకవర్గంలోని రూరల్ మండలంలోని 29 మంది లబ్ధిదారులకు మోపాల్ మండలంలోని 25 మంది లబ్ధిదారులకు డిచ్‌పల్లిని 70 మంది, ఇందల్వాయిలోని 15 మంది, సిరికొండలోని 19 మంది, జక్రాన్‌పల్లిలోని 50 మంది మొత్తం 208 మందికి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మరో పథకం ఇందిరమ్మ ఇళ్ల పథకం అని, నిరుపేదల సొంతింటి కల నెరవేర్చటానికి రూరల్ నియోజకవర్గంలో మొదటి విడతగా స్వంతగా స్థలమున్న వారికి 3200 ఇళ్లను మంజూరు పత్రాలను లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవటానికి ముగ్గు పోసుకోవటం జరిగిందన్నారు. కొంతమంది లబ్ధిదారులు బెస్మెంట్ మీద వరకు కట్టిన వారికి లక్ష రూపాయలు మొదటి విడతగా ఇవ్వటం జరిగిందన్నారు. స్వంత భూమి లేని వారికి రెండవ విడతలో 75 గజాల భూమినిచ్చి ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు కోటీశ్వర్లుగా చేయటమే ప్రధాన ధ్యేయమన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళ సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేసి నడిపించటం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ శక్తి క్యాంటిన్ల ద్వారా మహిళలకు ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యమని, ఈ చెక్కుల పంపిణీలో టీపీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమ్ముతాపూర్ గంగాధర్, చిన్నారెడ్డి, నవీన్‌గౌడ్, రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులుపాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం




ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌ను తీసుకవచ్చిన వాటిని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాలు సంయుక్తంగా కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా మంగళవారం పని కేంద్రాలలో నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ చౌక్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను ఆపాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలన్నారు. రూ. 9వేలు కనీస పెన్షను ఇవ్వాలని, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, మధ్యాహ్నం భోజనము. ఐసిడిఎస్ లాంటి కేంద్ర ప్రభుత్వ స్కీములకు అధిక నిధులు కెటాయించి వాటిని బలోపేతం చేయాలన్నారు. రైతాంగం పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ మద్దతు ధరలకు సంబంధించి చట్టాన్ని పార్లమెంట్లో వెంటనే చేయాలని పలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమాచారి, వివిధ సంఘాల నాయకులు శ్రీకాంత్, ప్రభాకర్, కోటయ్య, పద్మ, రాజు, సమ్మయ్య, తిరుపతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



ప్రజాపక్షం/ నస్పూర్ : ఈ నెల 22 నుంచి 28 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, డిఇఒ ఎస్. యాదయ్యతో కలిసి పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయతీ, ఆర్‌టిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 9 నుంచి 12 వరకు ప్రథమ సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఇందుకోసం జిల్లాలో 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, మొత్తం 5,514 మంది విద్యార్థులు హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు జిల్లా పరీక్ష కమిటీ ఏర్పాటు చేశామని, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించామని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. విద్యుత్, ఫర్నిచర్, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 21 మందికి శిక్ష...

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ : మందుబాబులు బహు పరాక్. నిజామాబాద్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన పలువురికి జైలుశిక్ష, జరిమానాలు విధించడం జరుగుతుందని నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ డివిజన్ పరిధిలో జిల్లా మార్నింగ్ కోర్టులో హాజరు పరచగా వారికి నూర్జహాన్ బేగం స్పెషల్ జ్యుడీషియల్ రెండవ క్లాస్ మేజిస్ట్రేట్ ఐదుగురికి జైలు శిక్ష, 16 మందికి జరిమానాలు విధించింది. వివరాల్లోకి వెళితే... నిజామాబాద్ డివిజన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన 21 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి, వారికి ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం మంగళవారం కోర్టులో హాజరు పరచగా ఈవిధంగా శిక్షలు విధించారు. వారిలో నలుగురికి రెండురోజులు జైలుశిక్ష, ఒకరికి మూడురోజుల జైలు శిక్ష, 16 మందికి న్యాయమూర్తి జరిమానాలు విధించారు. 1వ టౌన్ పిఎస్ పరిధిలోని దుర్గానగర్ తండాకు చెందిన బంటు చిన్నకు రెండురోజుల జైలుశిక్ష, 5వ టౌన్ పిఎస్ పరిధిలోని నాగారానికి చెందిన ఉల్లెంగల సాయిలుకు రెండురోజుల జైలుశిక్ష, నవీపేట పిఎస్ పరిధిలోని ముల్లంగికి చెందిన అంకేష్‌కు రెండు రోజుల జైలుశిక్ష, మాక్లూర్ పిఎస్ పరిధిలోని డీకంపల్లికి చెందిన దబ్బాగుట్ట మలయాద్రికి రెండురోజుల జైలుశిక్ష, ముగ్పాల్ పిఎస్ పరిధిలోని న్యాల్‌కల్‌కు చెందిన మునిపల్లి సాయిలుకు మూడు రోజుల జైలుశిక్ష విధించారు. కావున మద్యం సేవించి వాహనాలు నడపరాదని నడిపితే జైలుశిక్ష విధించబడతాయని హెచ్చరించారు. కార్యక్రమంలోఆయా స్టేషన్ల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగాలి..

## కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు

ప్రజాపక్షం/బాన్సువాడ : విద్యార్థులు చిన్ననాటి నుండే లక్ష్యాన్ని ఏర్పరచుకొని అందుకు అనుగుణంగా మంచిగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. మంగళవారం బీర్కూర్ మండలంలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్నూరు కాపు విద్యార్థులను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు చదువులోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించి మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలెక్, మాజీ ఎంపిపి విజయ ప్రకాష్, మాజీ జడ్పీటిసి ప్రదీప్ పటేల్, మున్నూరు కాపు నాయకులు గుడాల నాగేష్, సత్యనారాయణ, కొట్టం గంగాధర్, మహేష్, నర్సింలు, గంగాధర్, మేకల విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మాణం



ప్రజాపక్షం / ఆర్మూర్ : గత ఇరవై సంవత్సరాల నుండి ఆర్మూర్ నియోజకవర్గ పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయింది. గత ప్రభుత్వ పాలకుల అసమర్థ పాలన వల్ల ఆర్మూర్ నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లు కూడా పూర్తిగా నిర్మించలేదు. కానీ వాళ్ళు మాత్రం ప్రజల సొమ్ము దోచుకొని దాచుకొని అద్దాల మేడలు కట్టుకున్నారని సురకంటి చిన్నారెడ్డి ఆరోపించారు. ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరయ్యాయని ఆర్మూర్ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి తెలిపారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం మండలంలోని చేపూర్ గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ అధికారులు ఆర్మూర్ ఎంపిడివో బ్రహ్మానంద, గ్రామ కార్యదర్శి లోకహరీష్‌రెడ్డి, మండల అధ్యక్షులు సురకంటి చిన్నారెడ్డి భూమిపూజచేసి ప్రొసిడింగ్స్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. దీంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో చేపూర్, పల్లె రెండు గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, రామ్‌సన్, మాజీ ఎంపిటిసి జన్నేపల్లి గంగాధర్, ఓబిసి మండల అధ్యక్షుడు మాజీ ఉపసర్పంచ్ కటికె శ్రీనివాస్, బద్దం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక



ప్రజాపక్షం / ఆర్మూర్ : ఆర్మూర్ ప్రెస్‌క్లబ్ భవనంలో మంగళవారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎన్నికల కమిటి అధికారులు రాజేశ్వర్ గౌడ్, పుట్టి మురళి తెలిపారు. నూతన అధ్యక్షుడిగా సందీప్ చౌల్, కార్యదర్శిగా సునీల్, కోశాధికారి అజీమ్, ఉపాధ్యక్షులుగా జానా రమేష్, జాయింట్ సెక్రెటరీ చక్రధర్, ఈసి మెంబర్లు సామ మురళి, చేతన్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తాము అండగా నిలబడి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రశాంత్, సురేందర్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు గంగుల పద్మయ్య, చిన్న, పింజ సుదర్శన్, ప్రసాద్, రాజేష్, క్రాంతి, వెంకన్న, సాయి, సాజిద్ పాల్గొన్నారు. జిల్లా ఐజేయు ఉపాధ్యక్షుడు సంజీవ్ పార్దేమ్ నూతన కమిటి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఉపాధ్యాయులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఐదు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని పాపన్నపేట మండలం విద్యాధికారి ప్రతాపరెడ్డి సూచించారు. ఐదు రోజులపాటు నిర్వహించే ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల కోసం ఈ శిక్షణ కొనసాగుతుందన్నారు. ఉపాధ్యాయుల బోధనను మెరుగు పరచటానికి, నూతన విద్యాసంవత్సరానికి ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయటానికి, విద్య ప్రమాణాలు పెంచడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు. ఈ శిక్షణలో మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుండి 125 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రతాప్ రెడ్డి తో పాటు ఆర్‌పిలు రవిందర్ రెడ్డి, ఆనందం, వినిత, సంతోష్, రాజు, సిద్ధయ్య, సిఆర్‌పి లు, ఎంఐఎస్ పాల్గొన్నారు.

# బోనమెత్తిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని వల్మిడిలో జరిగిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సోమవారం బోనం ఎత్తారు. పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలకు పాల్గొని పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, రాఘవరావు, రాజేష్ నాయక్, యాకాంతరావు, రాములు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చంద్రయ్య, సోమయ్య, సైదులు,పోగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సంస్థాగత సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజల మద్దతు పొందేందుకు ఇంటింటా వెళ్లి ప్రచారం చేయాలని, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నారబోయిన గూడెంలో రికార్డులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని నారబోయిన గూడెంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్ మంగళవారం గ్రామ పంచాయితీలో రికార్డులు పరిశీలించి గ్రామంలో నర్సరీ, కంపోస్ట్ షెడ్, వైకుంఠదామం స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రా కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట డిపిఒ స్వరూప, ఎంపీడీవో రాములు, ఏపీవో ఆజులు, ఎంపీవో రవీందర్ , పంచాయితి కార్యదర్శి పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లకార్డ్స్‌తో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకువచ్చిందని విమర్శించారు. 8 గంటల పని స్థానంలో 12 గంటలకు పని పెంచే విధంగా లేబర్ కోడ్లలో పొందుపరిచిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సోమయ్య, వెంకన్న, సమ్మయ్య, కుమార్, ఎల్లయ్య, రాజు, కృష్ణ, మైబు, నాగన్న, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వర ఆలయానికి రూ.1,11,000 విరాళం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి భక్తుడు రూ.1,11,000 విరాళం అందజేసినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు మంగళవారం తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన తన్నీరు శ్రీనివాసరావు, పద్మ దంపతులు ఆలయానికి మొక్కుగా విరాళం అందజేసినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ వెంకటయ్య, అర్చకులు లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, అనిల్‌కుమార్, నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న పన్నీరు శ్రీనివాస్



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు పన్నీరు శ్రీనివాస్ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ జయంతిల సందర్భంగా దళిత రత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సామాజిక అంశాలపైన గత 25 సంవత్సరాలుగా కళా రంగంలో విశిష్ట సేవలందించినందుకు ఈ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసే సారధి కళాకారునిగా, బహుజన గాయకునిగా ప్రజలను చైతన్యవంతులను చేసే విభాగంలో తనను దళిత రత్న అవార్డుకు ఎంపిక చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెన్సీ నోట్ పై అంబేద్కర్ పోటో, సాంస్కృతిక విభాగం జాతీయ అధ్యక్షులు గట్టగల్ల సంజీవ, ప్రజాకవి గాయకులు పిన్నింటి రత్నం, జనగామ శంకర్,కేమిడి కనకరాజు, సంజీవ్‌నాయక్,కారుపోతుల సోమయ్య,భానోత్ గణేష్, చందు, స్వప్న, చామంతి,మమత, రంజాన్ బి పాల్గొన్నారు.

## బోధన నైపుణ్యాలు మెరుగుపరచడం కోసం శిక్షణలు దోహదం



**ప్రజాపక్షం/కొండపాకః** బోధన నైపుణ్యాలు మెరుగుపరచడం కోసం శిక్షణలు దోహదపడతాయని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ పై ఐదు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈఓ కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల స్థాయి కనుగుణంగా బోధన చేపట్టి వారిలో విజ్ఞానాన్ని నింపడం కోసం కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.శిక్షణలో అందించిన నవీన పద్ధతుల ద్వారా పిల్లలకు అందించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.చదవడం, రాయడం, వ్యక్తపరచడం లాంటి అంశాల్లో పిల్లలను తీర్చిదిద్దాలని సూచించారు.బోధన వ్యూహాలతో తరగతి గదుల్లో అనుసరించాలన్నారు.డిఆర్‌పి శ్రీనివాస్ రెడ్డి, రిసోర్స్ పర్సన్‌లుగా సత్యకృష్ణ, రాంప్రసాద్, అశోక్, శ్రీనివాస్, రామచంద్రం, వెంకటరమణ వ్యవహరించారు.మండలంలోని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎడ్యుకేషనల్ సెక్రటరి యోగితారాన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు బలోపేతం చేయాలని సూచించారు. పాఠశాలల స్థాయిని రాష్ట్రంలో టాప్ టెన్‌లో ఉండే విధంగా పాఠశాలలను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సందేశం అందించారు.

## ముగిసిన ఉమ్మడి మండల స్థాయి క్రికెట్ టోర్నీ



**ప్రజాపక్షం/కొండపాకః** కొండపాక మండలం వెలికట్టలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్‌రావు,ఆరుట్ల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి మండల స్థాయి క్రికెట్ టోర్నీలో 17 టీములు పాల్గొనగా ఫైనల్‌లో అంకిరెడ్డిపల్లి బందారం టీంలు తలపడ్డాయి.బందారం జట్టు గెలుపొందింది.రన్నర్ అంకిరెడ్డిపల్లి జట్టు నిలిచింది.మొదటి బహుమతిగా 15,000, రెండో బహుమతి 8,000 అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## కూతురి పెళ్లికి డబ్బులు లేక తండ్రి ఆత్మహత్య

ప్రజాపక్షం/ హత్నూర : కొద్ది రోజుల్లో జరిగే కూతురి పెళ్లికి డబ్బులు దొరకక తీవ్ర మనస్థాపంతో తండ్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామములో సోమవారం నాడు రాత్ర చోటుచేసుకుంది. హత్నూర ఎస్సై శ్రీదర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కాసాల గ్రామానికి చెందిన మాదవ పెంటయ్య, (50) కుమార్తె పెళ్లి ఈ నెల 29 న నిర్ణయించగా పెళ్లి ఖర్చులకు సరిపడా డబ్బులు దొరకక బాదపడుతూ పొలానికి వెళ్లి విషమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకుల గమనించి అపస్మారక స్థితిలో కనపించిన పెంటయ్యను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోమవారం రాత్రి మృతి చెందినట్లు డాక్టర్ తెలిపినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి కొడుకు ఇచ్చిన కంప్లెంట్ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మద్యం లారీ బోల్తా డ్రైవర్ మృతి

ప్రజాపక్షం/ హత్నూర : మద్యం లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడి ,మద్యం లారీ నడుపుతున్న డ్రైవర్ మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్ గేట్ వద్ద సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. హత్నూర ఎస్సై శ్రీదర్ రెడ్డి, తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం బీదర్ ఔరాద్ తాలుకా చింతకి గ్రామానికి చెందిన ప్రవీణ్ (23) లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. సోమవారం సాయంత్రం శివంపేట లోని బీర్ ప్యాక్టరీకి వెళ్లి లారీ లోడ్ చేసుకొని కరీంనగర్ కు బయలుదేరాడు. హత్నూర మండలం చందాపూర్ గేటు దగ్గర ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయి క్వర్టు ఢీకొని రోడ్డుకు వెలుపల లారీ పడిపోయింది. మృతుడి తల్లి కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీదర్ రెడ్డి తెలిపారు.

## కొండాపూర్‌లో ముగిసిన భూ భారతి సదస్సులు

- 1716 దరఖాస్తులు స్వీకరణ
- కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్



ప్రజాపక్షం/ కొండాపూర్ : కొండాపూర్‌లో భూ భారతి సదస్సుల్లో 1716 దరఖాస్తులు వచ్చినట్లు ,భూభారతి సదస్సులు ముగిసినట్లు కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైన ఈ నెల 5 తేది తొగర్‌పల్లి గ్రామంలో ప్రారంభమై సోమవారం 19వ తేదిన మల్కాపూర్ గ్రామంలో భూ భారతి సదస్సులు ముగిశాయి. గ్రామాల వారిగా తొగర్పల్లి 125 ,అలియాబాద్ 35,గారకుర్తి 31, గిర్మాపూర్ 10, గోపులారం 51, హరిదాస్‌పూర్ 45, తేర్పోల్ 105, మాచపల్లి 22, గడి మల్కాపూర్ 14, గొల్లపల్లి 55, మునిదేవుని పల్లి 143, గుంతపల్లి 38, సి .కోనాపూర్ 68, గంగారం 86, మన్సాన్‌పల్లి 61, మహ్మదాపూర్ 183, సైదాపూర్ 148, మారేపల్లి 54, కుతుబ్‌షాహి పేట్ 16, అనంతసాగర్ 100, కొండాపూర్ 162, మల్లేపల్లి 67 , మల్కాపూర్ 97, కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో 1716 దరఖాస్తులు వచ్చాయని తహీసల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో భూ భారతి కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు. వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిశీలించి 30 రోజుల్లో భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రైతులు ఓపికగా దరఖాస్తులు చేసుకున్నందుకు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును స్వీకరించిన రెవెన్యూ సిబ్బందిని అధికారులను అలాగే అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసిన పోలీసు సిబ్బందికి దన్యవాదాలు తెలిపారు.

## అంతర్జాతీయ ప్రామాణికరణ సంస్థ ద్వారా సర్టిఫికెట్



ప్రజాపక్షం/ హత్నూర: అంతర్జాతీయ ప్రామాణికరణ సంస్థ ద్వారా అజయ్ మారుతిరావు సర్టిఫికెట్ అందుకున్నారు. మండల కేంద్రమైన హత్నూర గ్రామానికి చెందిన పొలిటికల్ స్ట్రాటజీ నిర్వాహకుడు యూత్ మోటివేటర్ అజయ్ మారుతీరావు బుదవారం అంతర్జాతీయ సంస్థ (ఐఎస్ఓ) సర్టిఫికేట్ ను అందుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 16 అసెంబ్లి నియోజకవర్గాలు , 3 పార్లమెంట్ నియోజకవర్గాలు, పలు మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలలో క్షేత్ర స్థాయిలో కీలకమైన సమస్యలను గుర్తించి శాస్త్రీయ పద్దతిలో పలు సూచనలను నివేదికలతో పాటు కాంపెయిన్ మేనేజ్మెంట్ ,పబ్లిసిటీ డిజిటల్ కాంపెయిన్ సర్వీస్ లో అంతర్జాతీయ ప్రమాణాలు పాటించినందుకు ప్రముఖ అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థ (ఐ.ఎస్.ఓ ) సర్టిఫికెట్ ను అందజేసి గౌరవించడం జరిగిందని తెలిపారు. అద్భుతమైన మేనేజ్మెంట్ తో చేపట్టిన సేవలకు గుర్తించి అంతర్జాతీయ ప్రామాణికరణ సంస్థ (ఐ.ఎస్.ఓ ) ద్వారా సర్టిఫికేట్ ను అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన మార్గదర్శనలో పలు కాంపెయిన్ లో నిబద్ధతతో పనిచేసిన పలు మీడియా ప్రతినిధులకు సర్వే ఎగ్జిక్యూటీవ్ ,కాంపెయిన్, అసోసియేట్స్ టీమ్, సభ్యులకు పొలిటికల్ స్ట్రాటెజిస్ట్ అజయ్ మారుతీ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో మార్పు కోసం యువత గెలుపొందే విధంగా పలు కీలకమైన సూచనలు సలహాలు ఇస్తామని ఈ సందర్బంగా తెలియజేశారు.

## ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం



ప్రజాపక్షం/నిజాంపేట్: నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ సర్పంచ్ చంద్రవర్ధిని యాదగిరి పేర్కొన్నారు. మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో మంగళవారం రోజున మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యులచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత వాసులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో సుమారు 200 పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్యామల, వైద్య ప్రతినిధులు రవి కిరణ్ వైద్యులు తదితరులు ఉన్నారు.

## ఆర్విఎం ఆస్పత్రిలో... అరుదైన చికిత్స విజయవంతం

అన్నవాహిక నుండి త్రిభుజాకారంలో ఉన్న ఎముక తొలగింపు

ఆసుపత్రి సీఈఓ దేవరకొండ శ్రీనివాస రావు




ప్రజాపక్షం/గజ్వేల్: సిద్దిపేట జిల్లా, ములుగు మండలం, లక్ష్మక్కపల్లి ఆర్విఎం ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆర్విఎం ఆసుపత్రి, మెడికల్ కళాశాల సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. గజ్వేల్ నియోజకవర్గం, ఇటిక్యాల గ్రామానికి చెందిన తాడూరి యాదగిరి (65) గత మంగళవారం ఓ శుభ కార్యంలో పాల్గొనగా, ఆ విందులో ఆహారం భుజించే సమయంలో అనుకోకుండా త్రిభుజాకారంలో ఉన్న ఎముక మింగేశాడు. ఈ క్రమంలో ఆ ఎముక గొంతు ద్వారా అన్నవాహిక వద్దకు వెళ్లి నిలిచిపోయింది. దీంతో ఆయన శ్వాసపరమైన ఇబ్బందులు ఎదుర్కోవడం, ఆహార సమస్య తలెత్తడం, కడుపునొప్పి తీవ్రమవడం తదితర సమస్యలు ఉత్పన్నమవడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆర్విఎం ఆసుపత్రి వైద్యులను సంప్రదించారు. వెంటనే స్పందించిన సంబంధిత విభాగం హెచ్‌ఓడి డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ అభిషేక్, డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ వరుణ్, డాక్టర్ భావన, డాక్టర్ శ్రీనివాస్ బృందం రోగి యాదగిరికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అన్నవాహిక చివరలో త్రిభుజాకారంలో ఉన్న ఎముక ఉన్నట్లు గుర్తించారు. రోగి యాదగిరి అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారానికి అధునాతనమైన వైద్యం గ్యాస్ట్రోస్కోపీలో నూతన సాంకేతికతను వినియోగించి ఓవిస్కో చికిత్స ద్వారా వైద్యుల బృందం సురక్షితంగా ఎముకను తొలగించింది. సమర్థవంతంగా ఆపరేషన్ పూర్తి కావడం, రోగికి తక్షణ నొప్పి నివారించడంతో సులభంగా ఆహారం తీసుకోవడం జరుగుతుంది. ఆపరేషన్ విజయవంతం కావడంతో ఆసుపత్రి యాజమాన్యానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే తమ ఆసుపత్రిలో అపార అనుభవం, నిష్ణాతులైన వైద్యులచే ఎన్నో క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసినట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ యాకయ్య, సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ముఖ్యంగా రోగి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించగా, లాభాపేక్షతో కాకుండా సేవాభావానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రూ.15 లక్షల ఖర్చు అయ్యే ఈ ఆపరేషన్ ఉచితంగా నిర్వహించినట్లు వారు వివరించారు.

## రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణంలో పద్మ దేవేందర్ రెడ్డి



ప్రజాపక్షం/నిజాంపేట్ : రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షి కళ్యాణం కు హాజరైన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకుడు కంటరెడ్డి తిరుపతిరెడ్డి నిజాంపేట మండలంలోని రాంపూర్ లో గౌడ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షి కళ్యాణ మహోత్సవం కు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంటరెడ్డి తిరుపతిరెడ్డి హాజరైనారు. ఈ మేరకు వారికి గౌడ సంఘ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారు రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు అందే కొండల్ రెడ్డి, బాపురెడ్డి, మాజీ సర్పంచులు గోపరి నరసింహులు, అరుణ్ కుమార్, మాజీ ఎంపిటిసిలు చింతల స్వామి, పున్న వెంకట స్వామి, బాల్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొడిపల్లిలో జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ



ప్రజాపక్షం/కొడిపల్లి: మండల కేంద్రం లోని కొడిపల్లిలో మంగళవారం స్థానిక బస్టాండ్ వద్ద రాజ్యాంగం కాపాడుకుందాం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదంతో రాజ్యాంగ కర్త బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జై భీమ్ నినాదాలతో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులు ఉట్ల వరప్రసాద్,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి హాజరయ్యారు. అనంతరం ధర్మసాగర్ గేటు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి వల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అనంతరం గ్రామ అధ్యక్షుల నామినేషన్ పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి మహమ్మద్ నగర్ పిఏసిఎస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, ప్రముఖులు శేష సా యి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కాం గ్రెస్ జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, ఉమ్మడి మండల కాం గ్రెస్ యూత్ నాయకులు బెస్త చిరంజీవి, ఉపాధ్యక్షుడు రఘు ప్ర ధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, బీసి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ చారి, షేకులు యాదవ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యద ర్శి పాషా, బాలా గౌడ్, చంద్రం దుర్గా గౌడ్, పుండరీకం గౌడ్ , క్రొ ర శ్రీనివాస్, మూడు ధన్సింగ్, వెంకటేష్ గుప్తా, కుర్మా షేకులు, ప్రభాకర్ చారి, శ్రీనివాస్ గౌడ్, కొట్టాల మాజీ సర్పంచ్ నరహరి సత్య గౌడ్, పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాపక్షం/వెల్దుర్తి: వెల్దుర్తి మండల స్థాయి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు, మౌలిక భాషా ,గణిత సామర్థ్యాల సాధనపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం రోజు మండల విద్యాధికారి ఏ.యాదగిరి ప్రారంభించారు. ఉపా ధ్యాయులు ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకోవడానికి, నేర్చుకున్న విషయాలు వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులు చెప్పడానికి ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు కొత్త విషయాలు నేర్చుకోవడం జరుగుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలియజేశారు. ఈ శిక్షణలో వెల్దుర్తి మండలం లోని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.